తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
www.janamsakshi.org
బుధవారం
04 ఫిబ్రవరి 2026
పేజీలు : 8

# అభ్యర్థుల చేతికి 'బీ-ఫామ్'.. ప్రచారానికి 'శ్రీకారం'

❍ ఏదులాపురం మున్సిపల్ పోరులో 'హస్తం' దూకుడు..

❍ బీ-ఫామ్‌లు అందజేసి...అభ్యర్థులకు దిశానిర్దేశం చేసిన మంత్రి పొంగులేటి..



**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 03 (జనంసాక్షి):** ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల సమరంలో కాంగ్రెస్ పార్టీ కీలక ఘట్టాన్ని పూర్తి చేసింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంగళవారం అభ్యర్థుల చేతికి బీ-ఫామ్ లు అందజేశారు. దీంతో మున్సిపల్ కోటపై 'హస్తం' జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రచార పర్వం ఊపందుకుంది.

**గెలుపే లక్ష్యంగా గడప గడపకూ..**

బీ-ఫామ్‌లు అందుకున్న అభ్యర్థులు వెంటనే ఎన్నికల అధికారులకు నామినేషన్లు సమర్పించాలని మంత్రి సూచించారు. "అధికారికంగా బీ-ఫామ్‌లు అందాయి.. ప్రభుత్వ ప్రజారంజక పాలనను, అమలు చేస్తున్న గ్యారంటీలను వివరించి ఓటర్ల ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు.

**క్లీన్ స్వీపే టార్గెట్!**

వార్డుల వారీగా కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, ప్రత్యర్థుల వ్యూహాలను చిత్తు చేయాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. ఏదులాపురంలోని అన్ని వార్డుల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులు విజయకేతనం ఎగురవేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మంత్రి చేతుల మీదుగా బీ-ఫామ్‌లు అందుకున్న అభ్యర్థులు రెట్టింపు ఉత్సాహంతో ప్రచార క్షేత్రంలోకి అడుగుపెట్టారు.

## ఎదులాపురం 15వార్డ్ కౌన్సిలర్ గా తమ్మినేని మంగతాయి

### ఎదులాపురం మున్సిపాలిటీలో బోణి కొట్టిన కాంగ్రెస్



ఖమ్మం రూరల్,ఫిబ్రవరి 03 (జనంసాక్షి) ఏదులాపురం మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ బోణి కొట్టింది. మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తమ్మినేని మంగతాయి నామినేషన్ వేశారు. సీపీఎం నుంచి తమ్మినేని విజయలక్ష్మి నామినేషన్ దాఖలు చేయగా, నామినేషన్ల ఉపసంహరణకు చివరి రోజు కావడంతో మంగళవారం సీపీఎం అభ్యర్థిగా నామినేషన్ వేసిన తమ్మినేని విజయలక్ష్మి తన నామినేషన్ను విత్ డ్రా చేసుకున్నారు. దీంతో ఏకగ్రీవ కౌన్సిలర్గా తమ్మినేని మంగతాయి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.


## మున్సిపల్ ఎన్నికల కోడ్ అమల్లో ఉంది.. ఎస్ ఐ రవీందర్..



**నేరేడుచర్ల (జనంసాక్షి) :** మున్సిపల్ ఎన్నికలు ఈనెల 11 న జరగనున్న నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నదని నేరేడుచర్ల ఎస్ ఐ రవీందర్ తెలిపారు.మంగళవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో..30 పోలీస్ యాక్ట్ కూడా అమలులో ఉన్నదని పోటీ చేసే అభ్యర్థులు సభలు సమావేశాలకు నిర్వహించుకోవడానికి తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాలన్నారు.ప్రజలు రోడ్లపై గుంపులు గుంపులుగా ఉండరాదని,శాంతిభద్రతలకు విగాథం కలిగించ రాదని, విస్మరిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటా మన్నారు.అభ్యర్థులు వాహనాల పర్మిషన్ కొరకు మున్సిపల్ కమిషనర్ ను సంప్రదించాలన్నారు. మైక్ మరియు సభలు సమావేశాలకు ఆర్డీవో,డిఎస్పీ ద్వారా పర్మిషన్ తీసుకోవాలన్నారు.

# అన్ని వార్డులలో విజయం సాధిస్తాం

### మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులకు బీఫారమ్స్ పంపిణీ:ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి, జనవరి 3 (జనంసాక్షి):** మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని వార్డులలో ఘన విజయం సాధిస్తుందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో మార్కండేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మున్సిపాలిటీ ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు బీఫారమ్స్‌ను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే పార్టీ విజయానికి పునాది అవుతాయని అన్నారు. ప్రజల విశ్వాసం కాంగ్రెస్‌పైనే ఉందని, ప్రతి వార్డులో పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అభ్యర్థి తడక వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, సీనియర్ నాయకులు, వార్డు అభ్యర్థులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ పదవ తరగతి - చదవండి గెలవండి

**అన్నపురెడ్డిపల్లి ఫిబ్రవరి 3 (జనంసాక్షి)**

ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు కోసం మీకు మేము అండగా వుంటాము ఆర్థికంగా చేయితను ఇస్తాము అంటూ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు ముందుకు వచ్చారు.శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కోసం నగదు బహుమతులను అందజేయడం జరుగుతుంది అని ఇదే క్రమంలో శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని పలు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులను గురుంచి వివరించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన వారికి 5 లక్షలు రెండవ స్థానం సాధించిన వారికి 3 లక్షలు ప్రతి జిల్లాలో టాపర్ కి 2 లక్షలు రాష్ట్రంలో వున్న 119 నియెజకవర్గంలో టాపార్ కి 1 లక్ష అదేవిధంగా 612 మండలాల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు 10 వెలు రూపాయలు బహుమతిగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు.ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో వుండాలని విద్యార్థులకు చూసించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి బ్రాంచ్ మేనేజర్ రాంబాబు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# మున్సిపల్ బరిలో 40 మంది

## మరో 41 నామినేషన్ల ఉపసంహరణ

**హాలియా ఫిబ్రవరి 03 జనంసాక్షి**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మంగళవారం నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల్లో టికెట్ ఆశించి నామినేషన్ లు దాఖలు చేసిన అభ్యర్థులు బి ఫామ్ లు లేకపోవడంతో తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. మంగళవారం నాడు ఒక్కరోజే 41 మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకోగా బరిలో 40 మంది ఉన్నారు. పదో వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని పిల్లి చంద్రకళ ఏకగ్రీవం అయ్యింది. ఒకటో వార్డులో 6 గురు అభ్యర్థులు పోటీలో ఉండగా రెండో వార్డులో 7గురు, మూడో వార్డులో 4గురు, నాలుగో వార్డ్ లో 3గురు, ఐదో వార్డులో 4గురు, ఆరవ వార్డులు 2, ఏడవ వార్డులో 3గురు, ఎనిమిదవ వార్డులో 3గురు, 9వ వార్డులో 3గురు, పదవ వార్డు ఏకగ్రీవం (కాంగ్రెస్), 11వ వార్డు లో 2, 12వ వార్డులో 3గురు బరిలో నిలిచారు. ప్రధాన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల్లో 11 మంది చొప్పున బరిలో ఉండగా బిజెపి నుండి ఏడుగురు ఇండిపెండెంట్ లు ఏడుగురు డిఎస్పి నుండి ఒకరు పోటీలో ఉన్నారు.






# మహానగరాలకు ధీటుగా సూర్యాపేటను తీర్చిదిద్దాం

○మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధిస్తాం
○సీట్ల ఎంపికలో అందరికీ సమన్యాయం
○మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.మంగళవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల
బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల జాబితా విడుదల అనంతరం మీడియాతో మాట్లాడారు.సూర్యాపేట పట్టణంలోని 48 వార్డులలో బీఆర్ఎస్ బలంగా ఉందని అన్నారు.సీట్ల ఎంపికలో అందరికీ సమన్యాయం చేశామన్నారు.మహానగరాలకు ధీటుగా సూర్యాపేటను తీర్చిదిద్దామని అన్నారు.గెలుపు గుర్రాలకే పార్టీ టిక్కెట్లు ఇచ్చామని తెలిపారు.సహకరించిన మాజీ మున్సిపల్ చైర్మన్లకు సీనియర్లకు, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.2014కు ముందు తరువాత అన్న రీతిలో సూర్యాపేటలో అభివృద్ధి జరిగిందన్నారు.ఇచ్చిన మాట ప్రకారమే సూర్యాపేట జిల్లాగా ఏర్పడిందన్నారు.మెడికల్ కాలేజ్, కలెక్టరేట్,ఎస్పీ ఆఫీస్, మహాప్రస్థానం ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు.రోడ్లు, సెంట్రల్ లైటింగ్, ట్యాంక్ బండ్, బోటింగ్, పార్కులతో ఆహ్లాదాన్ని పెంచామని పేర్కొన్నారు.అన్ని రంగాల అభివృద్ధితో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు.బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిస్తేనే మరింత అభివృద్ధి సాధ్యమన్నారు.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు.అందరి సహకారంతో అత్యధిక మెజార్టీతో గులాబీ జెండా ఎగరడం ఖాయమని తెలిపారు.ఈ సమావేశంలో మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ ఇస్లాంవత్ రామచందర్ నాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వైవి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ గోపగాని వెంకట నారాయణ గౌడ్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ,మాజీ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, జిల్లా నాయకులు ఉప్పల ఆనంద్,మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్,పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, కార్యదర్శి బూర బాలు సైదులు గౌడ్,బండారు రాజా, గుర్రం సత్యనారాయణ రెడ్డి, భాషా, కోడి సైదులు యాదవ్, కెక్కిరేణి నాగయ్య గౌడ్, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, కటికం శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పాడిపశువులకు గర్భకోశ వ్యాధులకు గోపాలమిత్ర ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**వైరా ఫిబ్రవరి 3న (జనంసాక్షి)**
వల్లపురం గ్రామంలోని పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పశువుల గర్భకోష వ్యాధుల ఉచిత వైద్య శిబిరం సర్పంచ్ మన్నెం హనుమంతరావు, వేల్పుల నారాయణ ఉత్తమ రైతు అవార్డు గ్రహీత తుమ్మల రాణా ప్రతాప్ వైరా మండల యాదవ సంఘం అధ్యక్షుడు రామస్వామి వీరి ఆధ్వర్యంలో మంగళవారం పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు సందర్భం గా మండల పశువైద్యాధికారి ఎం రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో సకాలంలో పశువులకు కృత్రిమ గర్భధారణ చేయించడం వలన కలిగే లాభదాయక ఆదాయం, ఎక్కువ పాలు దిగుబడి, వాటికి వచ్చు గర్భకోశ వ్యాధుల గురించి సీజనల్ వచ్చు గాలికుంటు వ్యాధుల గురించి గ్రామంలోరైతులకు తగు జాగ్రత్తలు అవగాహన కల్పించడం, గ్రామంలో 20పశువులకు,10చూడి పరీక్షలు,20 దూడలకు మరియు120 గొర్రెలకు నత్తల నివారణ మందులు గర్భకోశ వ్యాధులకు నివారణకు మందులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర సూపర్వైజర్ ఎస్.కె అబ్దుల్ మీరా, గోపాల మిత్రులు ఎస్.కె కాసిం, ఈ ప్రభాకర్, డి శేషగిరి, ఎస్.కె సుభాని, వెంకయ్య,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో నిబద్ధతకే పట్టం!

సీనియర్ కార్యకర్తలకు పెద్దపీట,నిజాయితీకి గ్రాండ్ గుర్తింపు
నిబద్ధతే అర్హత, నిజాయితీకి టికెట్
పార్టీ కోసం పని చేసిన వారికే గౌరవం
కష్టపడ్డ వారికి అవకాశం
డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క రాజకీయ చతురత

**మధిర, ఫిబ్రవరి 03 (జనంసాక్షి):**
మున్సిపల్ ఎన్నికల నామినేషన్లలో పార్టీపై అచంచల విశ్వాసంతో నిలబడిన వారికి,పార్టీలో దీర్ఘకాలంగా అంకితభావంతో సేవలందించిన సీనియర్ కార్యకర్తలకు,అలాగే నిజాయితీగా ప్రజాసేవలో ముందుండిన నేతలకు పార్టీ అధిష్టానం అత్యంత ప్రాధాన్యం కల్పించింది.పార్టీ కోసం ఎన్ని కష్టాలు ఎదురైనా వెనుకడుగు వేయకుండా పనిచేసిన వారిని గుర్తించి,వారికి టికెట్లు,కీలక బాధ్యతలు అప్పగించడం ద్వారా నిబద్ధతకు పట్టం కట్టినట్టు పార్టీ శ్రేణులు అనుకుంటున్నారు. ముఖ్యంగా డబ్బు ఉంటేనే మున్సిపల్ ఎన్నికల్లో సీటు వస్తుందని అనుకునే వారికి భిన్నంగా సామాన్యులకు కూడా మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం కల్పించారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మున్సిపల్ ఎన్నికలలో పోటీచేయు అభ్యర్థుల పై తీసుకున్న నిర్ణయం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపి,ఎన్నికల పోరులో పార్టీని మరింత బలంగా నిలబెడుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు ధీమా వ్యక్తం చేశారు.

**మధిర మున్సిపాలిటీ ఎన్నికల్లో 22 వార్డులకు పోటీ చేస్తున్న అభ్యర్థులు**
1.దోర్నాల శిరీష. 2. బాణావతు రమణా నాయక్
3.బెజ్జం రాజు ,4.సామినేని సుజాత
5.పిల్లి సునీత ,6.వేమిరెడ్డి లక్ష్మి తులసి
7.శీలం నర్సిరెడ్డి,8.యన్నం కోటేశ్వరరావు
9.చారులత (ఎంఈఓ ప్రభాకర్ సతీమణి)
10.కట్కూరి రేవతి (టిడిపి) ,11.గద్దల మాధురి
12.మోదుగు నాగలక్ష్మి,13.రషుద్దీన్
14.వెంకట్రావు (LIC),15.నగిరి కంటి రాజేశ్వరి (గోవిందు)
16.వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు(టిడిపి)
17.ములకలపల్లి వినయ్ కుమార్ (టిడిపి)
18.కోన ధని కుమార్
19.మునుగోటి వెంకటేశ్వర్లు
20.బోల్లెద్దుల విజయ కుమారి
21 రంగా రూప (రంగా శీను)
22 వార్డు దారా నాగార్జున

# ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి..

## సిఐటియు జిల్లా నాయకులు మద్దాల ప్రభాకరరావు

**మధిర, ఫిబ్రవరి 03 (జనంసాక్షి):**
29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్ ను అమల్లోకి తెస్తూ 2025 నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్ ను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం ఉప సంహరించుకోవాలి, పేదలకు పనికి గ్యారంటీ కల్పిస్తున్న ఓఉఔఖీఇఉం చట్టాన్ని కొనసాగించాలని తదితర డిమాండ్ల పరిష్కారానికై జాతీయ కార్మిక సంఘాలు. ఫెడరేషన్లు ఇచ్చిన పిలుపుపై 2026 ఫిబ్రవరి 12న జరుగనున్న ఒక్క రోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పాల్గొంటుందని తెలియజేస్తూ ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్ కు ఆశా కార్యకర్తలు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ×సిఐటియు జిల్లా నాయకులు మద్దాల ప్రభాకరరావు× మాట్లాడుతూ ఈ బడ్జెట్ లో కార్పొరేట్లకు వేల కోట్ల రూపాయల లాభాలు చేకూర్చే ప్రాజెక్టులు కట్టబెట్టిందని, కార్పొరేట్ల, సంపదపై పన్ను మినహాయింపులు ఇచ్చిందని, కార్మికుల ఉద్యోగ భద్రత, ఉపాధి హామీపై ఒక్క మాట కూడా బడ్జెట్లో లేదని, కొద్దిమంది కార్పొరేట్ల సంపదను పెంచేందుకు కోట్లాది ప్రజల జీవన హక్కులను తాకట్టు పెట్టేదిగా ఉందని, ఉపాధి సృష్టి పేరుతో శాశ్వత ఉద్యోగుల స్థానంలో కాంట్రాక్టు, గిగ్,ఔట్సోర్సింగ్ ఉపాధిని పెంచే బడ్జెట్గా ఉందని, కార్మికులకు ఉద్యోగ భద్రత, ఉపాధి కల్పన, కనీస వేతనాల పెంపు, అసంఘటితరంగ కార్మికులు, స్కీం వర్కర్లకు సంబంధించి సామాజిక భద్రత అయిన పెన్షన్,ఈఎస్ ఐ, పీఎఫ్ లాంటి వాటి అమలుపై ప్రస్తావన లేదని విమర్శించారు. లేబర్ కోడ్స్ అమలు వల్ల నష్టపోయే కార్మికుల గురించి పట్టించుకోలేదని ఈ బడ్జెట్ అసమానతల్ని పెంచేదిగా ఉందన్నారు.



కార్మికవర్గం సుదీర్ఘకాలం లేబర్ కోడ్ రద్దుకు, కనీస వేతనం రూ.26,000/- ల డిమాండ్, స్కీమ్ వర్కర్స్ను కార్మికులుగా గుర్తించాలన్న డిమాండ్, అసంఘటిత కార్మికుల సంక్షేమం వంటి అంశాలను ఈ బడ్జెట్లో ప్రస్తావించకపోవడం కార్మిక వ్యతిరేక చర్య అన్నారు జరగబోయే జాతీయ సమ్మె లో కార్మికులు,ప్రజలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ నాయకురాలు నంద్రు సుధారాణి, ధనలక్ష్మి రుక్మిణి, రమాదేవి, హైమావతితదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా తిరుపతమ్మ కల్యాణం

**- కళ్యాణం నిర్వహించిన మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి.**

బూర్గంపహాడ్ ఫిబ్రవరి 03 (జనంసాక్షి)
భద్రాది కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్మండల పరిధిలోని ముసలిమడుగు పంచాయతీలో మణుగూరు క్రాస్రోడ్ వద్ద కొలువైన శ్రీతిరుపతమ్మ అమ్మవారి కల్యాణం సోమవారం రాత్రి కన్నులపండువగా జరిగింది. అమ్మవారి ఆలయంలో ప్రతి ఏడాది అమ్మవారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఆలయ గురుస్వామి కంచేటి వెంకటేశ్వరరావు దంపతులు పసుపు, కుంకుమ, పట్టువస్త్రాలు సమర్పించగా ఆలయ అర్చకులు మర్రెబోయిన గోపాలరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ధనలక్ష్మి దంపతులచే జ్యోతి ప్రజ్వలన చేయించి కల్యాణ తంతును వైభవంగా నిర్వహించారు. అనంతరం వందలాదిగా తరలివచ్చిన



భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో బిఆర్ఎస్ అభ్యర్థులకు బీఫారమ్స్ పంపిణీ

○పోచంపల్లి మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరవేయాలి

○బిఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల కోఆర్డినేటర్ నంద్యాల దయాకర్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి, జనవరి 3 (జనం సాక్షి):** పట్టణ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు బీ ఫారమ్స్‌ను పంపిణీ చేశారు. భువనగిరి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి సూచన మేరకు మున్సిపల్ ఎన్నికల కోఆర్డినేటర్స్ నంద్యాల దయాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు డా. తుంగ బాలు అభ్యర్థులకు బీఫారమ్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పోచంపల్లి మున్సిపాలిటీలో గులాబీ జెండాను ఎగురవేయడానికి పార్టీ శ్రేణులు అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మడుగుల ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సీత వెంకటేశ్ నేత, కార్యదర్శి సీత శ్రవణ్ కుమార్, మాజీ యూత్ అధ్యక్షులు వేముల సుమన్ గౌడ్, చింతకింది కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ వసతి గృహాల పరిశీలన



నూతనకల్ ఫిబ్రవరి 3 ( జనం సాక్షి)
మండల కేంద్రంలోని బిసి బాయ్స్, గర్ల్స్ సాంఘిక సంక్షేమ వసతిగృహాలు మరియు షెడ్యూల్డ్ కులాల బాయ్స్ వసతి గృహాన్ని సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ మంగళవారం పరిశీలించి తనిఖీ చేయడం జరిగింది ఆయన పిల్లలతో కలిసి భోజనం చేసి ఇలా మాట్లాడుతూ వసతి గృహాలలో నిరుపేద పిల్లలు హాస్టల్లో ఉండి ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవడం జరుగుతుంది ఈ పేదరికంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు నాసిరకమైన భోజనం కాకుండా ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలని వసతి గృహ అధికారులకు సూచించారు ఈకార్యక్రమంలో వార్డు మెంబర్లు ఉప్పుల వీరస్వామి, బండపెల్లి సురేందర్, అనిల్,శంబయ్య తదితరులు పాల్గొన్నారు



# దేశ భద్రత, అభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యం

## మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



**చౌటుప్పల్, ఫిబ్రవరి 3(జనం సాక్షి)**
దేశ భద్రత, అభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లిలో మంగళవారం 15వ వార్డులో ఆలే చిరంజీవి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎంపిటీసీ గ్యార కృష్ణ, గ్యార సుధాకర్, ఇట్టగొని రమేష్ తమ అనుచరులతో కలిసి బీజేపీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ సిద్ధాంతాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కదరి కల్పన యాదవ్, సీనియర్ నాయకులు దూడల భిక్షం గౌడ్, రమణగోనీ శంకర్, ముత్యాల భూపాల్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, పొలోజు శ్రీధర్ బాబు, చీకూరి ప్రభాకర్, తోర్పునూరి లక్ష్మణ్, బత్తుల జనార్ధన్, చీకూరి వెంకటేష్, సిల్వేరు సురేష్, తోకల సాయి, కర్తాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో యూరియా కొరత లేదని సరిపోను యూరియా నిలువలు ఉన్నాయి

## జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి



**నేరేడుచర్ల (జనంసాక్షి)**
యూరియా అవసరం ఉన్న రైతులు మాత్రమే ఆన్లైన్ బుక్ చేసుకోవాలని,యూరియా నిత్యం అందుబాటులో ఉంటుంది,రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని , జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. నేరేడుచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఫర్టిలైజర్ యాప్ ఏ విధంగా పనిచేస్తుందో పర్యవేక్షించడం జరిగింది. రైతులకు తగు సూచనలు ఇచ్చారు, జిల్లాలో యూరియా కొరత లేదని సరిపోను యూరియా నిలువలు ఉన్నాయి కాబట్టి ఎవరికైతే అవసరమున్నదో ఆ రైతులు యూరియా యాప్ ద్వారా బుకింగ్ చేసుకుని తెచ్చుకోగలరని తెలిపారు.సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఎక్కడ నుంచి అయినా రైతులు యూరియా యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చు అని.యూరియా యాప్ కి సంబంధించి ఫోన్ నెంబర్ లింకు లేకుండా ఉన్నట్టయితే సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారిని సంప్రదించి అప్డేట్ చేసుకోవాల్సిందిగా సూచించారు. మోతాదుకు మించి యూరియాని వాడినట్లయితే అనారోగ్య సమస్యలు వస్తాయని రైతులకు తెలియజేశారు కాబట్టి వ్యవసాయ యూనివర్సిటీ సూచనలకు అనుగుణంగా ఎంత యూరియా అవసరముంటదో అంతే మోతాదు లో వాడాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షేక్ జావేద్ , సొసైటీ సీఈవో శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# జేఏసీ సదస్సును జయప్రదం చేయండి: కార్మిక సంఘాల జేఏసీ పిలుపు



**టేకులపల్లి,ఫిబ్రవరి 3(జనంసాక్షి):**
కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడలు రద్దు చేయాలని, నూతన వ్యవసాయ చట్టాలను నూతన విద్యుత్ బిల్లును ఉపసాగించుకోవాలని తదితర డిమాండ్లతో ఫిబ్రవరి12న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఫిబ్రవరి 6 న టేకులపల్లి జేఏసీ ఆధ్వర్యంలో జరుగుసదస్సును జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు దుబాకుల ప్రసాద్,కడుదుల వీరన్న, జరుపుల సుందర్, గుగులోత్ రామచందర్ కోరారు. మంగళ వారం టేకులపల్లి లో జరిగిన జేఏసీ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం అనేక త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి పారిశ్రామికవేత్తలకు బడా పెట్టుబడిదారు లకు లబ్ధి చేకూర్చే విధంగా నాలుగు లేబర్కోడులను తీసుకొచ్చి దేశ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే కోడులను ఉపసంహరించుకొనే వరకు కార్మిక వర్గం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ పిలుపు లో భాగంగా ఈ 6న జరుగు సదస్సుకు సింగరేణి గ్రామపంచాయతీ హమాలీ, మిషన్ భగీరథ, ఆశ, అంగన్వాడి, మధ్యాహ్న భోజన కార్మికులు ఇంకా తదితర సంఘటిత అసంఘటిత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బోడ మంచ, జినక ప్రసాద్,అయిత శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# డి.ఎస్.పి వెంకన్న బాబుకు జన్మదిన శుభాకాంక్షలు




**టేకులపల్లి,ఫిబ్రవరి 3(జనంసాక్షి):**
ఇల్లందు డి.ఎస్.పి గా వెంకన్న బాబు నూతనంగా బాధ్యతలు స్వీకరించడంతో టేకులపల్లి మండలంలోని పెగళ్లపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ కోరం హనుమంతు, కాంగ్రెస్ నాయకులు, మాజీ సొసైటీ డైరెక్టర్ లక్కినేని శ్యామ్ మోహన్, మాజీ ఎంపీటీసీ బానోతు సరోజని, నర్సింగ్ సుదీప్ లు ఇల్లందు వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి కి శాలువాతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మండలంలో ముమ్మరంగా ఈజీఎస్ పనులు ప్రారంభం: 36 జీపీలలో 2200 మంది కూలీలు హాజరు

**టేకులపల్లి, ఫిబ్రవరి 3(జనంసాక్షి):**
టేకులపల్లి మండలంలోని 36 గ్రామపంచాయతీలలో ఈజీఎస్ పనులను ప్రారంభించి ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మంగళవారం ఈజీఎస్ ఏపీవో కాలంగి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈజీఎస్ బృందం జరుగుతున్న పనులను పరిశీలించారు. మండలం తొమ్మిదో మైలు తండా, సాయనపేట గ్రామాల నందు రోడ్డు నిర్మాణ పనినీ, (రాందాస్ కుంట) కుంట పూడికతీత పనులను (మొత్తం 72 మంది కూలీలు) తో తొమ్మిదో మైలు తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోత్ పూర్ణ పనులను ప్రారంభించారు. పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనులకు గ్రామంలో ఉన్న ఎక్కువమంది పనులకు హాజరుకావాలని కోరారు.ప్రతిరోజు పనిని రోజుకి రూ 307/- రూపాయలు తగ్గకుండా పనిచేయాలని అన్నారు. ఏపీ ఓ కాలంగి శ్రీనివాస్ మాట్లాడుతూ పని ప్రదేశంలో పనిచేస్తున్న వేతనదారులు ప్రతిరోజు రెండు ఫోటోలు తప్పనిసరిగా ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు.పని ప్రదేశానికి కూలీలు భోజనాలు వెంట తీసుకునీ వచ్చి ఎక్కువ పనిని పూర్తి చేయాలని సూచించారు. ప్రతికూలి పని ప్రదేశానికి పనిముట్లు తీసుకురావాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శి రాజు, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, మేట్ యుగంధర్, రాజా లు హాజరయ్యారు.సంబంధిత గ్రామ పంచాయతీ సిబ్బంది ఈజీఎస్ పనులకు హాజరు కావాలనుకునే వారికి పనులు కల్పించడం జరుగుతుందన్నారు.మండలం నందు ముఖ్యంగా రోడ్డు నిర్మాణ పనులు, మట్టి కట్టలు, నీటి కుంటలు,కొన్ని చెరువు ల పూడిక తీత పనులు, నర్సరీ పనులు జరుగుతున్నట్లు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు బీఫామ్ అందజేత



**నేరేడుచర్ల( జనంసాక్షి)**
ఈ నెల 11 న మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ 14 వార్డుల అభ్యర్థులకు బి ఫాం లను, బిఆర్ఎస్ పార్టీ హుజూర్ నగర్ నియోజక వర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నర్సింహా రెడ్డి హుజూర్ నగర్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి కంచర్ల కృష్ణారెడ్డి ,నేరేడుచర్ల మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి రేగట్టే మల్లికార్జున రెడ్డి అందజేశారు.నేరేడుచర్ల మున్సిపాలిటీ ఎన్నికలలో పోటీ చేయనున్న బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థుల జాబితా. మొదటి వార్డ్, గుగులోత్ రవీందర్ నాయక్, రెండవ వార్డ్.పోరెడ్డి పద్మ,మూడవ వార్డ్. దొండపాటి అప్పిరెడ్డి, నాలుగవ వార్డ్. నాగండ్ల ఇందు వదన,ఐదవ వార్డ్. రెడపంగ నాగార్జున,ఆరవ వార్డ్.చిత్తలూరి సైదులు,ఏడవ వార్డ్.వాస జ్యోతి,ఎనిమిదవ వార్డ్.దొండపాటి కాంతమ్మ,తొమ్మిదవ వార్డ్.ఇంజమూరి రాములు,పదవ వార్డ్. ఇంజమూరి వెంకటమ్మ,పదకొండవ వార్డ్.మహమ్మద్ షాహీన్,పన్నెండవ వార్డ్..తాళ్లూరి సాయి, పదమూడవ వార్డ్.గుర్రం మార్కండేయ,పద్నాలుగవ వార్డ్.ఆరూరి విజయలక్ష్మి (జనసేన),పదిహేనవ వార్డ్..నాగండ్ల శ్రీధర్, లను ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు,హుజూర్ నగర్ మాజీ మార్కెట్ ఛైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ జడ్పీటీసీ అన్నపురెడ్డి నారాయణరెడ్డి, మాజీ డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి,మాజీ మున్సిపల్ ఛైర్మన్ చందమల్ల జయబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు నాగండ్ల శ్రీధర్, ఇంజమూరి యశోద రాములు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



### ఈనెల 11 న జరుగు నేరేడుచర్ల మున్సిపల్ ఎన్నికల్లో

## సిపిఎం అభ్యర్థులను గెలిపించండి..

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు**

**నేరేడుచర్ల (జనంసాక్షి) :**
సిపిఎం పట్టణ కమిటీ సమావేశం ఎస్కే ఆఫీస్ అధ్యక్షతన నేరేడుచర్ల సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 11 న జరుగు మున్సిపల్ ఎన్నికల్లో నేరేడుచర్ల మున్సిపాలిటీలోని సిపిఎం అభ్యర్థులుగా 10 వ వార్డు అభ్యర్థిగా కొదమగుండ్ల సరిత 14 వ వార్డు అభ్యర్థిగా తాడోజు పద్మ పోటీ చేస్తున్నారని వారిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మిగతా 13 వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీకి సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని 13 వార్డులలో సిపిఎం బిఆర్ఎస్ అభ్యర్థుల విజయాన్ని కోరుతూ ప్రచారంలో పాల్గొంటారని వారు అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నాగేష్, కుంకు తిరుపతయ్య, నీలా రామ్మూర్తి, సట్టు శ్రీను, మొగిలిచర్ల రుద్రమ్మ, కృష్ణవేణి, గుర్రం ఏసు, పాతూరి శ్రీనివాసరావు, దోరేపల్లి వెంకటేశ్వర్లు, సట్టు వెంకన్న, కొండ వెంకన్న, బంకు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మహమ్మాయి దేవి పరమేశ్వరుల రథోత్సవం

○ఆధ్యాత్మిక వైభవంతో సాగిన బ్రహ్మోత్సవ వేడుకలు
○భక్తిశ్రద్ధలతో స్వామివారి రథయాత్ర
○భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం
○శాస్త్రోక్త పూజలతో ప్రారంభమైన రథోత్సవం



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 3 (జనంసాక్షి):**
పట్టణ కేంద్రంలోని శ్రీ మహమ్మాయి దేవి పరమేశ్వరుల దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రథోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు భక్తుల మనసులను ఆకట్టుకునేలా ఆధ్యాత్మిక వైభవంతో సాగాయి. రథోత్సవానికి ముందుగా దిష్టికుంభం సహా ఇతర పూజా కార్యక్రమాలను పురోహితులు చౌదర్‌మెట్టు మల్లేశాచార్యులు, చౌదర్‌మెట్టు శ్రీనివాసాచార్యులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం శ్రీ మహమ్మాయి దేవి పరమేశ్వరుల రథాన్ని భజనలు, మంగళవాయిద్యాల నడుమ పట్టణ పురవీధులలో ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ చేపూరు రామ్మోహన చారి, కోశాధికారి నందిగామ కిష్టయ్య చారి, ఉత్సవ కమిటీ సభ్యులు నందిగామ కృష్ణమాచారి, నందిగామ రాఘవేంద్ర చారి, కిష్టోజు ప్రభాకర్ చారి, దేవరకొండ ఆనంద్ చారి, ఎర్రోజు స్వామి చారి, నందిగామ రామకృష్ణ చారి, నందిగామ రవి చారి, ఎర్రోజు మహేష్ చారి, నందిగామ శ్రీశైలం చారి, ఎర్రోజు బాల చారి, ఎర్రోజు హరిబాబు చారి, నందిగామ విఘ్నేశ్వర్ చారి, ఎర్రోజు బాలయ్య చారి, ఎర్రోజు రమేష్ చారి, గుంటూరు మహేష్ చారి, నందిగామ కరుణాకర్ చారి, ఎర్రోజు ప్రదీప్ చారి, గుండోజు సత్తయ్య చారి, నందిగామ ప్రవీణ్ చారి, నందిగామ అరుణ్ చారి, గౌరవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**
ఈ నెల 5న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.సోమయ్య, ఎస్.అనిల్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.ఆల్ ఇండియా జాక్టో ఆధ్వర్యంలో 5న జరిగే ఛలో పార్లమెంట్ కార్యక్రమంలో భాగంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ధర్నాలో పాల్గొనుటకు జిల్లా నుండి టీఎస్ యుటిఎఫ్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని,సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయించాలన్నారు.ఎన్ఈపి 2020 రద్దు చేయాలన్నారు.ఎస్జీటీలకు ఓటు హక్కు కల్పించాలనే ముఖ్యమైన డిమాండ్ల పరిష్కారం కొరకు దేశవ్యాప్తంగా అనేక ఉపాధ్యాయ సంఘాలు కలిసి ఆల్ ఇండియా జాక్టోగా ఏర్పడి ఈ ధర్నాను నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు.సూర్యాపేట జిల్లా నుంచి ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

## నేడు తెలంగాణ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ కరాటే టోర్నమెంట్

**సూర్యాపేట (జనంసాక్షి):**
కరాటే ఇండియా ఆర్గనైజేషన్ వారి అనుబంధ సంస్థ అయిన తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నేడు హైద్రాబాద్ లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం నందు 11వ తెలంగాణ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ కరాటే టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు స్పోర్ట్స్ కరాటే డో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి,సీనియర్ కరాటే మాస్టర్ షేక్ సయ్యద్ మంగళవారం తెలిపారు.ఈ టోర్నమెంట్ లో సూర్యాపేట జిల్లా స్పోర్ట్స్ కరాటే డో అసోసియేషన్ కు బి.విజయ్ మాస్టర్ విద్యార్థులు బి.సలీనా, వి.ప్రణవి,వి.మహంతి, బి.హితక్షీ, జె.ఇంద్రాణి భాయ్, జె.గోదాభాయ్,బి.శ్రీనిధి వివిధ ఏజ్ ల కేటగిరీలో కటాస్ విభాగంలో పాల్గొనేందుకు జిల్లా నుంచి ఎంపిక చేసినట్లు తెలిపారు.




## ముగిసిన నామినేషన్ల పురపోరు ఉపసంహరణ పర్వం..

**బరిలో 36 మంది అభ్యర్థులు**
**10 వార్డుల్లోనూ బీజేపీ పోటీ..**
**కాంగ్రెస్, బీఆర్ఎస్ చెరో 9 స్థానాల్లో..**

**చండూరు ఫిబ్రవరి 3 (జనంసాక్షి):**
చండూరు మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియలో కీలకమైన నామినేషన్ల ఉపసంహరణ పర్వం ముగిసింది. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణల అనంతరం ఎన్నికల అధికారులు బరిలో నిలిచిన తుది అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 10 వార్డులకు గాను ప్రస్తుతం 36 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నట్లు స్పష్టమైంది.నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసే సరికి ప్రధాన పార్టీల మధ్య పోటీ రసవత్తరంగా మారింది. ముఖ్యంగా బీజేపీ మొత్తం 10 వార్డుల్లోనూ తమ అభ్యర్థులను నిలబెట్టి సత్తా చాటగా... కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ పార్టీలు చెరో 9 వార్డుల్లో పోటీ చేస్తున్నాయి. పార్టీల వారీగా మొత్తం 10 వార్డులకు గాను బరిలో ఉన్న 36 మంది అభ్యర్థుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

బీజేపీ: 10,కాంగ్రెస్: 09,బీఆర్ఎస్: 09,స్వతంత్ర : 04
బీఎస్పీ : 02 ,డీఎస్పీ : 01,సీపీఐ : 01

మొత్తం మీద నామినేషన్ల ఘట్టం ప్రశాంతంగా ముగిసి కొలిక్కి రావడంతో చండూరులో ఎన్నికల వేడి రాజుకుంది. ప్రధాన పార్టీలన్నీ ప్రచారంలో దూసుకుపోవడానికి సిద్ధమవుతుండగా.. ఇండిపెండెంట్లు కూడా గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఓటర్లు ఎవరి వైపు మొగ్గు చూపుతారోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## అమ్మవారి దర్శనం అపురూపం



కనగల్లు, ఫిబ్రవరి 3 (జనంసాక్షి) మండలంలోని ధర్వేశిపురం (పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారు మంగళవారం భక్తులకు అపురూప దర్శనమిచ్చింది. అమ్మవారి ఇష్ట దైవ రోజులైనా మంగళవారం, శుక్రవారం కావడంతో భక్తులు అమ్మవారిని దర్శించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు నాగోజు మల్లాచారి అమ్మవారిని భక్తుల దివ్య దర్శనం కోసం వేద మంత్రోచనాలతో అలంకారార్చన కావించి భక్తులకు దర్శనం గావించారు. అమ్మవారి ఆశీస్సుల కోసం వచ్చిన భక్తులు తమ కోరికలు నెరవేరాలని కోరుకున్నారు. కోరికలు నెరవేర్చిన భక్తులు అమ్మవారికి పట్టు వస్త్రాలు, వడి బియ్యం, కానుకలు, బోనాలు సమర్పించి, ధూప దీప నైవేద్యాలను గావించి మొక్కులను తీర్చుకున్నారు.